# Helping hands

To extend financial support to **Master K. Vehanth Arjun**, a three years child undergoing treatment for **blood cancer** at **Rainbow Hospital, Vijayawada**.

The **NSS Unit of Usharama College** took a humanitarian initiative to support **K. Vehanth Arjun**, who has been battling blood cancer and is currently receiving treatment at Rainbow Hospital, Vijayawada.

Moved by his condition and the financial burden faced by his family, the NSS Unit actively organized a **fundraising drive** within the college campus. Students, faculty members, and staff wholeheartedly contributed to the cause.

A total amount of **₹42,100/-** was collected and donated towards his medical treatment.

The contribution was handed over to the family of the patient, and a letter of support was shared on behalf of the NSS Unit and the college management.

## మానవత్వం చాటుకున్న 'ఉషారామ' ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**ఉంగుటూరు,జూలై 22(ఆంధ్రప్రభ) :** ఆపదలో ఉన్న ఓ కుటుంబానికి విరాళాలు సేకరించి తమ వంతు సహకారం అం దించిన ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. భీమవరం కు చెందిన కాసరపు దుర్గాప్రసాద్, సంధ్య దంపతుల మూడు సంవత్సరాల కుమారుడు విహాంత్ అర్జున్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ విజయవాడ రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.తమ కుమారుని వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న ఆ దంపతులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న వేళ విషయం తెలుసుకున్న కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు కళాశాలలోని విద్యార్థులు,అధ్యాపకుల నుండి సేకరించిన విరాళం రూ.42,100లు మంగళవారం విహాంత్ అర్జున్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం మాట్లాడుతూ విహాంత అర్జున్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విహాంత అర్జున్ వైద్య ఖర్చులకోసం ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు మానవత్వంతో స్పందించి చేయూతనందించడం అభినందనీయం అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేవి స్వీ ప్రసాద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారి పట్ల ప్రతి ఒక్కరూ స్పందించి తమ వంతు సహకారం అందించాలన్నా రు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవా గుణాన్ని అలవ ర్చుకోవాలని తద్వారా సామాజిక సేవలో భాగస్వాములు కావా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి శ్రీహరిబాబు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విహాంత్ తల్లికి సేకరించిన విరాళం అందజేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



చిన్నారి విహాంత్ అర్జున్

23/07/2025 | Krishna | Page : 7
Source : https://epaper.prabhanews.com

ABN ఆంధ్రజ్యోతి

## బాలుడి వైద్యఖర్చులకు ఆర్థిక సాయం



**ఉంగుటూరు, జూలై 22 (ఆంధ్రజ్యోతి) :** విద్యార్థి దశనుంచే ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని, ఆపదలో వున్నవారిపట్ల మానవత్వంతో స్పందించి చేతనైనంత సాయం అందించాలని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ అన్నారు. భీమవరానికి చెందిన కాసరపు దుర్గాప్రసాద్, సంధ్యల కుమారుడు కే.విహాంత్ అర్జున్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ విజయవాడలోని రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాలుడి వైద్యఖర్చుల నిమిత్తం కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు సేకరించిన రూ.42,100ల నగదును మంగళవారం ఆసుపత్రిలో చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

## బాలుడి వైద్యానికి విరాళం




**ప్రజాశక్తి-ఉంగుటూరు:** విద్యార్థి దశ నుండే సేవాగుణాన్ని అలవరించుకోవాలని ఉషా రామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ అన్నారు. భీమవరంనకు చెందిన కాపారపు దుర్గాప్రసాద్, సంధ్యా దంపతుల మూడు సంవత్సరాల కుమారుడు బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న విహాంత్ అర్జున్ వైద్యం నిమిత్తం తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థుల నుండి రూ,42, 00 విరాళాలు సేకరించి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చదువుతో పాటుగా సేవా గుణాన్ని అలవర్చుకోవడం ద్వారా సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కాగలుగుతారని, ఆపదలో ఉన్న వారికి తన వంతుగా సహాయం చేసే ఆలోచన కలిగి ఉండడం అభినందనీయం అని ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకరరాంబ్రహ్మం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 2025-07-23, Edition:Krishna, Pg.No: 5
Source: https://epaper.prajasakti.com



